భూదాన్ భూములను పంచే వరకు పోరాటాలు

హిమాయత్‌నగర్,నవంబర్5: రాష్ట్రంలోని భూదాన్ భూములను భూమిలేని పేదలకు పంచి, ఇండ్లు నిర్మించే ఇచ్చేంతవరకు బలమైన పోరాటాలు కొన సాగించాలని పలువురు వక్తలు ప్రజలకు పిలుపు నిచ్చారు.అన్యాక్రాంతమైన భూదాన్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలి అనే అంశంపై మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.సీపీఐ నగర సహాయ కార్యదర్శి కమతం యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య ,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈ.టీ.నరసింహ తదితరులు పాల్గొని మాట్లాడారు. పేదల సంక్షేమానికి ఆచార్య వినోబా భావే భూదాన్ ఉద్యమానికి శ్రీకారం చుట్టి భూస్వాముల నుంచి లక్షల ఎకరాలను విరాళంగా సేకరించారని గుర్తు చేశారు.పేదలకు దక్కాల్సిన భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లోకి పోతున్నాయన్నారు. అన్యాక్రాంతమైన భూదాన్ భూములను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రచారి,నగర సహాయ కార్యదర్శి బి.స్టాలిన్, నేతలు ఎన్. శ్రీకాంత్,చందు నాయక్,కృష్ణ ప్రసాద్,కాంపల్లి శ్రీనివాస్, శేఖర్ రెడ్డి,కొమురెల్లి బాబు, పల్లె నరసింహ,సక్రిబాయి,అనిల్‌కుమార్,డాక్టర్ చంద్రకాంత్, మహమూద్,దశరథ్,గ్యార నరేష్, ఇమ్రాన్, కల్యాణ్,అనిల్, గణేష్,కాశయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో వసతుల పరిశీలన

అధికారుల బృందానికి పాఠశాలలో సౌకర్యాల గురించి వివరిస్తున్న హెచ్ఎం గీత

ఎర్రగడ్డ, నవంబర్ 5: బోరబండలోని నాట్కో ప్రభుత్వ పాఠశాలను అధికారుల బృందం మంగళవారం సందర్శించి అక్కడి వసతులను పరిశీలించారురు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాట్కో పాఠశాలలో బాలబాలికలకు, సిబ్బందికి మెరుగైన సౌకర్యాలను కల్పించటం జరిగింది. ఇదే పాఠశాల ప్రాంగణంలో జూనియర్ కళాశాలను కూడా ప్రారంభించటం జరిగింది. దీంతో విచ్చేసిన విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, సభ్యులు విజయలక్ష్మి, డీఈఓ రోహిణి, డిప్యూటీ ఈఓ శామ్యూల్ రాజు తదితరులు నాట్కో పాఠశాలలో మౌలిక సదుపాయాలు, విద్యార్థుల హాజరు పట్టిక, బోధనా సిబ్బంది పనితీరుపై అడిగి తెలుసుకునారు.

నూతన కమిటీ ఎన్నిక

మైలార్‌దేవ్‌పల్లి:మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మున్సిపల్ సంఘం కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి సమక్షంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వై.సాయిలు, ఉపాధ్యక్షులుగా శేఖర్, పెంటయ్య, సంతోష్, చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా ఏ.రాజు, సహాయ కార్యదర్శులుగా రంజిత్, ఉషారాణి, మహేష్, కౌశిల్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ప్రజాపాలన పేరిట గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికొదిలేసిందని.. ఫలితంగా ఎక్కడ చూసినా సమస్యలే దర్శనమిస్తున్నాయని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దూళిపాళ సీతారాం ఆరోపించారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను వారంతా అడిగి తెలుసుకున్నారు. గతుకులమయంగా మారిన రహదారులు, విద్యుత్ సరఫరాలో అంతరాయం, మురుగునీటి కాలువలు, తాగునీటి సమస్యలపై ప్రజలు నాయకుల ముందుకు తీసుకొచ్చారు. – మణికొండ, నవంబర్ 5

పుప్పాలగూడలో మూసిఉన్న 'బస్తీ దవాఖాన'ను చూపిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇదేనా..ప్రజాపాలన..?

ఎక్కడ చూసినా సమస్యల దర్శనమే

మంజూరైన నిధుల జాడలేదు

- ఎప్పుడు చూసినా 'బస్తీ దవాఖాన' బందే
- మణికొండ మున్సిపాలిటీలో కుప్పలు తెప్పలుగా అపరిష్కృత సమస్యలు
- బీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో గోడు వెల్లబోసుకున్న ప్రజలు

అంబేద్కర్ భవన నిర్మాణం కోసం మంజూరు చేసిన నిధులతో శిలాఫలకం వేసిన దృశ్యాన్ని చూపుతున్న నేతలు

సమస్యలు పరిష్కరించాలంటూ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు

- డా. బాబాసాహేబ్ అంబేద్కర్ పేరుపై పుప్పాలగూడ వార్డు కార్యాలయ ఆవరణలో భవనం నిర్మించడానికి 2019లో రూ.45లక్షల నిధులతో శిలాఫలకం వేసి..ఆ పనులను గాలికొదిలేశారని పలువురు నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ఆ నిధులెక్కడని ప్రశ్నిస్తే అధికారులు ఎవ్వరూ పట్టించుకోవడం లేదని పుప్పాలగూడ వాసులు పేర్కొంటున్నారు.
- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బస్తీ దవాఖాన నిర్వహణ లేక ఎప్పుడు చూసినా మూసివేసి ఉంటుందని నాయకుల దృష్టికి తీసుకువచ్చారు.
- పూర్వం నుంచి నరసింహ స్వామి దేవాలయాన్ని ఆనుకుని శ్మశానవాటికకు వెళ్లే రహదారి(బండ్లబాట)ను మూసివేసి ఆ పక్కన ఉన్న ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపించారు.
- ఈ సందర్భగా పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ మాట్లాడుతూ ప్రజాపాలన పేరిట గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా సమస్యలను విస్మరించి భూ ఆక్రమణలకు పాల్పడటమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని ఆరోపించారు. ఎక్కడ చూసినా సమస్యలే దర్శనమిస్తున్నాయని...మంజూరైన నిధుల జాడలేకుండా పోయిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ సర్కారు హయాంలో ప్రతిష్టాత్మకంగా ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానల నిర్వహణకు నోచుకోకుండా ఉండటాన్ని చూస్తే ప్రభుత్వానికి ప్రజల సంక్షేమంపై ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు.
- ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టేందుకు కార్యక్రమాలను రూపొందిస్తామన్నారు.
- అనంతరం మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉపేంద్రనాథ్‌రెడ్డి, కౌన్సిలర్ నవీన్‌కుమార్, నాయకులు అందె లక్ష్మణ్‌రావు, శ్రీకాంత్, శ్రీబాబు, సంతోష్,రమేష్,నరేందర్, విఠల్, అశోక్, సుమన్, మహేందర్, యాలాల కిరణ్, రాజేంద్రప్రసాద్, విజయలక్ష్మి, దిలీప్, షేక్ ఆరీఫ్, భాను చందర్, సయ్యద్ రఫిక్, ప్రవీణ్, ఎల్లాస్వామి తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

బంజారాహిల్స్,నవంబర్ 5: శ్రీనగర్‌కాలనీలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం హుండీ ఆదాయాన్ని ఆలయం ఆవరణలో లెక్కించారు. ఆలయ ఈవో శర్మతో పాటు ఇతర అధికారులు,భక్తుల సమక్షంలో నిర్వహించిన హుండీ లెక్కింపులో రూ.19, 93,081 ఆదాయం వచ్చినట్లు తేలింది. ఈ ఏడాది మార్చి 27నుంచి నవంబర్ 5 వరకు వచ్చిన ఆదాయాన్ని లెక్కించినట్లు ఆలయ ఈవో శర్మ తెలిపారు.

'జేఎన్ఎఫ్ఏయూకు.. స్థలం కేటాయించవద్దు'

బంజారాహిల్స్, నవంబర్ 5: జూబ్లీహిల్స్‌లోని డా.బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఖాళీ స్థలమే లేదని, భవిష్యత్ అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని జేఎన్ఎఫ్ఏయూకు కేటాయించడమేంటని వర్సిటీ ఉద్యోగ సంఘాల జేఏసీ కన్వీనర్ ప్రొ. వడ్డాణం శ్రీనివాస్ ప్రశ్నించారు. వర్సిటీకి చెందిన 10 ఎకరాల స్థలాన్ని జేఎన్ఎఫ్ఏయూకి కేటాయిస్తూ ప్రభుత్వం లేఖ రాయడాన్ని నిరసిస్తూ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలో భాగంగా మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రొ. వడ్డాణం శ్రీనివాస్ మాట్లాడుతూ.. నూతన విద్యావిధానానికి అనుగుణంగా వర్సిటీ ఆవరణలో కొత్తగా కంప్యూటర్ ల్యాబ్స్ నిర్మించాల్సి ఉందని, దాని కోసం మార్క్ చేసి పెట్టిన స్థలాన్ని జేఎన్ఎఫ్ఏకు కేటాయించాలన్న ఆలోచనను వెంటనే విరమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఎర్రగడ్డ, నవంబర్ 5: ఫీడర్ల పరిధిలో నిర్వహణ పనుల కారణంగా బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు బోరబండ ప్రాంతంలోని ఎన్ఆర్ఆర్ పురం సైట్-3, నూర్ మసీదు పరిసరాలు, జ్యోతినగర్, సునీల్‌నగర్, నాట్కో పాఠశాల పరిసరాలు, హైటెక్ హోటల్, జయవంత్‌నగర్, పెద్దమ్మనగర్, అన్నానగర్, లంబాడిబస్తీ ప్రాంతాలకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్ఆర్ఆర్ పురం సైట్-3, పద్మావతినగర్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ మంగళ వారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

జూబ్లీహిల్స్ పరిధిలో..

జూబ్లీహిల్స్ : విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు, ఇతర నిర్వహణ పనుల కారణంగా బుధవారం వివిధ 11 కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కళ్యాణ్‌నగర్ సబ్‌స్టేషన్ స్టేట్ హోమ్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుంచి 10:10 గంటల వరకు,
జవహర్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:10 నుంచి 11 గంటల వరకు.. ఏజీ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు.. సీటీఐ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఎల్లారెడ్డిగూడ సబ్‌స్టేషన్ సవేరా ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి 11: 35 గంటల వరకు.. మారుతి నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11: 45 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు.. ఇంజినీర్స్ కాలనీలోని హనుమాన్ టెంపుల్, ఆర్‌బీజే క్వార్టర్స్, కేకే టవర్స్, ఇంజినీర్స్ కాలనీ ప్రాంతాలలో.. అక్బర్ ఫామ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 4:55 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.
శ్రీనగర్ కాలనీ సబ్ స్టేషన్ కమలాపురి కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1 నుంచి 3 వరకు, తన్వీర్ హాస్పటల్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3:5 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, సత్యసాయి ఫీడర్ పరిధిలో సాయంత్రం 4 నుంచి 4 :30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఎల్లారెడ్డిగూడలో యువతి ఆత్మహత్యాయత్నం

వెంగళరావునగర్, నవంబర్ 5: ఎల్లారెడ్డిగూడలో ఓ యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. నిద్రమాత్రలు మింగి అపస్మారకస్థితిలో పడిపోయిన యువతిని చికిత్స కోసం దవాఖానకు తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. పోలీసుల కథనం ప్రకారం..ఎల్లారెడ్డిగూడలో నివాసం ఉండే సంతోష్(28)కు ఖైరతాబాద్ కు చెందిన యువతి(28)కి గతంలో పరిచయం ఉంది.అయితే తనను ప్రేమ పేరుతో మోసం చేశాడంటూ గతంలో ఖైరతాబాద్ పోలీసులకు యువతి ఫిర్యాదు చేసింది. ప్రస్తుతం ఆ కేసు న్యాయస్థానంలో నడుస్తుంది. ఈ నేపథ్యంలో ఆ యువతి ఎల్లారెడ్డిగూడలోని సంతోష్ ఇంటి వద్దకు చేరుకుంది. తన వెంట తెచ్చుకున్న నిద్రమాత్రలు మింగి అపస్మారకస్థితిలో అక్కడే పడిపోయింది. స్థానికులు పోలీసులకు సమాచారమివ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న మధురానగర్ గస్తీ పోలీసులు వెంటనే యువతిని చికిత్స కోసం దవాఖానకు తరలించారు. సకాలంలో చికిత్స అందడంతో ప్రాణాపాయం నుంచి బయటపడింది. ఆ యువతిని పోలీసులు ఆమె తండ్రికి అప్పగించారు.

కండక్టర్‌పై కారం చల్లి ..దాడి

వెంగళరావునగర్, నవంబర్ 5 :ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్ పై కారం చల్లి దాడి చేసిన ఘటన ఎస్.ఆర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మెహిదీపట్నం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అపురూప కాలనీ నుంచి మెహిదీపట్నంకు వస్తుండగా భరత్ నగర్‌లో ఇద్దరు పిల్లలతో సహా మరో ఇద్దరు బస్సు ఎక్కారు. ఈ.ఎస్.ఐ వరకు వెళ్లేందుకు టికెట్ ఇవ్వమని కండక్టర్ ని అడిగారు. ఒక్కొక్కరికి రూ.20 చొప్పున మొత్తం రూ.60అవుతుందని చెప్పడంతో రూ.60 చెల్లించి టికెట్ తీసుకున్నారు. తమ వద్ద ఎక్కువ డబ్బులు తీసుకున్నావని కండక్టర్‌తో ఘర్షణ పడ్డారు.దీంతో వారిని ఎర్రగడ్డ వద్ద బస్సులో నుంచి దించగా కండక్టర్ పై కారం చల్లి దాడి చేశారు. ఘటనలో కండక్టర్ తో పాటు ప్రయాణికులపై కూడా కారం పడింది. బస్సు నుంచి దిగి వారు రాయితో బస్సు పై దాడికి యత్నించారు. దీంతో బస్సు డ్రైవర్ వారిని పట్టుకుని ఎస్.ఆర్ నగర్ పోలీసులకు అప్పగించారు. నిందితులు జంగ్లీ పవార్(30),గౌరీ దాడేకర్ (35)లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

సోలార్ విద్యుత్‌పై సూర్య రథయాత్ర

సూర్య రథయాత్రను ప్రారంభిస్తున్న అనిల, ప్రసాద్ తదితరులు

ఖైరతాబాద్, నవంబర్ 5: తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్, నేషనల్ సోలార్ ఎనర్జీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తాధ్వర్యంలో సూర్య రథయాత్ర నిర్వహించారు. ఈ యాత్రను ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్యభవన్ వద్ద తెలంగాణ రెనెవెబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్‌రెడ్కో) వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వి. అనిల, జనరల్ మేనేజర్ జీఎస్‌వీ ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు వల్ల విద్యుత్ ఆదాకావడంతో పాటు విని యోగదారుడికి ఖర్చు తగ్గుతుందన్నారు. సోలార్ విద్యుత్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడంతో పాటు ప్రోత్సహించడానికి ఈ యాత్రను చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌రెడ్కో అధికారులు విజయ్, కులకర్ణి, తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ (టీఎస్ఈఏ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. అశోక్ కుమార్, టి. శ్రీహరి బాబు, ఉపాధ్యక్షులు రాజేశ్ పరకాల, బాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.

రోగాలపై మరింత అధ్యయనం చేయాలి

–ఎన్ఐఆర్‌డీ డైరెక్టర్ జనరల్ డా. నరేంద్రకుమార్

సదస్సులో చర్చిస్తున్న డా. నరేంద్రకుమార్

వ్యవసాయ యూనివర్సిటీ, నవంబర్ 5 : రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ పబ్లిక్ హెల్త్ కార్యాలయంలో మంగళవారం 'వన్‌హెల్త్ సింపోషియం' అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై ఎన్ఐఆర్‌డీ పీఆర్ డైరెక్టర్ ఆఫ్ జనరల్ డా. నరేంద్రకుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వాతావరణ పరిస్థితుల వల్ల వచ్చే రోగాల పట్ల మరింత అధ్యాయనం చేయాలని అన్నారు. గ్రామీణ దవాఖానల్లో వైద్యం మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. మందులు అందుబాటులో ఉండే లా చూడాలన్నారు. అంతకు ముందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ , డైరెక్టర్ ఐఏఎస్ ఆర్‌వీ కర్ణన్, ఐఐపీహెచ్ డైరెక్టర్ ప్రొ. అనిల్‌కౌల్, ఒక్లాహోమా వెటర్నరీ సైన్స్ యూనివర్సిటీ డీన్ డా. జర్రీ మైలార్, స్టేట్‌యూనివర్సిటీ ప్రొ.అఖిలేశ్ రామచంద్రన్, ఫిలానీ డీన్ ప్రొ. పి.యోగేశ్వరి, సైమార్స్‌రీసెర్చ్ ప్రొ.డా. రామన్ ముత్తు స్వామి, పీవీఎన్ఆర్ టీవీయూ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా. బి. ఏకాంబరం, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

మణికొండ, నవంబర్ 5 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు నార్సింగి,మణికొండ మున్సిపల్ కమిషనర్లు టి.కృష్ణమోహన్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్‌లు మంగళవారం వేర్వేరు ప్రకటనల్లో వెల్లడించారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట కమ్యూనిటీహాల్‌లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ చైర్‌పర్సన్ నాగపూర్ణతో కలిసి సమగ్రసర్వేను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

యూసుఫ్‌గూడలో సర్వే సామగ్రి పంపిణీ

జూబ్లీహిల్స్: నేటి నుంచి ఈనెల 20 వరకు చేపట్టనున్న సమగ్ర కుటుంబ సర్వేకు సర్వం సిద్ధమైంది. మంగళవారం యూసుఫ్‌గూడ సవేరా ఫంక్షన్ హాల్‌లో సిబ్బందికి తుది విడత శిక్షణ పూర్తిచేసిన అధికారులు సర్వే సామగ్రి పంపిణీ చేశారు. డీసీ జాకియా సుల్తానా ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ సర్కిల్‌లో 690 ఎన్యూమరేషన్ బ్లాక్‌లలో 800 మంది సిబ్బంది సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే చేపట్టనున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 5: మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మైలార్‌దేవ్‌పల్లిలోని దుర్గాకన్వెన్షన్ హాల్ వద్ద మండల కార్యదర్శి టి.ఆనంద్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు.

ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

– వెస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ హరిప్రసాద్

హెల్మెట్‌లు ధరించిన వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ డీసీపీ అశోక్ కుమార్

బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కువద్ద హెల్మెట్ ధరించిన వారికి గులాబీలు అందిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ హరిప్రసాద్ తదితరులు

బంజారాహిల్స్,నవంబర్ 5: రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్రవాహనదారులు ఎక్కువగా మృతిచెందుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించేలా చూసేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టామని వెస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్ అన్నారు. జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో మంగళవారం పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ పెట్టుకుని బైక్ నడిపిస్తున్న వారికి గులాబీలతో అభినందనలు తెలియజేశారు. హెల్మెట్ లేని వారికి కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు కేసులు నమోదు చేశారు. బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కువద్ద ట్రాఫిక్ ఏసీపీ హరిప్రసాద్, బంజారాహిల్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సాయి ప్రకాశ్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ హరిప్రసాద్ మాట్లాడుతూ.. రోడ్డుమీదకు వచ్చిన వారంతా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, బైక్ నడిపించేవారంతా హెల్మెట్ ధరించి ప్రమాదాలనుంచి తప్పించుకోవాలని సూచించారు.

రాంగ్‌రూట్‌లో వెళ్లొద్దు

హిమాయత్‌నగర్: ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారుడు హెల్మెట్ ధరించి సురక్షితంగా తమ గమ్యాలకు చేరుకోవాలని ట్రాఫిక్ డీసీపీ ఎన్.అశోక్ కుమార్, నారాయణగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ సూచించారు. బషీర్‌బాగ్‌లో రాంగ్ రూట్,హెల్మెట్ లేకుండా వాహనం నడపడంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాహనదారులకు అవగాహన కల్పించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి చలాన్లు జారీ చేసి జరిమానాలు తక్షణమే చెల్లించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్సై జానీపాషా,పీఆర్ ఎస్సై బి.కిషోర్ పాల్గొన్నారు.

స్పెషల్ డ్రైవ్‌లో 711మందిపై కేసులు

బంజారాహిల్స్: వెస్ట్‌జోన్ ట్రాఫిక్ పరిధిలో మంగళవారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, రాంగ్‌రూట్‌లో డ్రైవింగ్ చేస్తున్న 711 మందిపై కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఏసీపీ హరిప్రసాద్ తెలిపారు. బంజారాహిల్స్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 302, జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 199, పంజాగుట్ట ట్రాఫిక్ పరిధిలో 111, ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 99 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఏసీపీ తెలిపారు.

టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

మహవీర్ కళాశాల సెక్రటరీ సంరెడ్డి సురేందర్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 5: విద్యార్థులు మారుతున్న కాలానునుగుణంగా కొత్త కొత్త టెక్నాలజీలను తెలుసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మహవీర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల సెక్రటరీ సంరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. కళాశాలకు చెందిన సీఎస్ఈ, ఈఎస్ఈ, ఐటీ 4వ సంవత్సరం విద్యార్థులు జీడిమెట్లల్లోని నేషనల్ రిమోట్ సెన్లింగ్ సెంటర్(ఎన్ఆర్ఎస్సీ)లోని సెన్సార్ల పని తీరు విధానాలపై కృతిమ మేధపై పనిచేసే సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశోధించేందుకు 52 మంది విద్యార్థులు సందర్శించారు.ఈ సందర్భంగా సంరెడ్డి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. దీని ద్వారా సెన్సార్ పని విధానం, పరిశోధన ప్రాజెక్టులో భాగంగా విద్యార్థులను కృతిమ మేధ నుంచి అంతరిక్ష పరిశోధనల్లో శానిటైల్ డెటా సేకరణ ద్వారా, వర్షపాతం భూ ఉపరితలం పంటలు, ఖనిజ నిక్షేపం కనుగొనుటకు సెన్సార్‌లు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉషాశ్రీ, ప్రిన్సిపాల్ ఎం.స్వప్న, ఐటీ హెచ్‌వోడీ డాక్టర్ సందగోపాల్, డాక్టర్ నఖీరన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హాస్టళ్లు..బ్యాచిలర్ రూమ్‌లే టార్గెట్

ఖైరతాబాద్, నవంబర్ 5 : హాస్టళ్లు....బ్యాచిలర్ రూమ్‌లే వారి టార్గెట్.. విలువైన ఫోన్లు....ల్యాప్‌టాప్‌తోపాటు ఆదమర్చి ఉంటే స్మార్ట్ టీవీలను సైతం కొట్టేస్తారు. పంజాగుట్ట పోలీసులు ఆ దొంగల ముఠా గుట్టును రట్టు చేశారు. ఈ కేసులో ఆరుగురిని అరెస్టుచేయగా, నలుగురు పరారీలో ఉన్నారు. వారి వద్ద నుంచి 40 సెల్‌ఫోన్లు, నాలుగు ల్యాప్‌టాప్‌లు, ఒక స్మార్ట్ టీవీని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం..నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్, మహ్మద్ ఇష్తకార్ అహ్మద్ అలియాస్ ఇష్తకార్, కాంబ్లే వీరు, రవి, హుస్సేన్, కాంబ్లే వినయ్, అశోక్ కుమార్ అలియాస్ మనోజ్, మహ్మద్ హిదయతుల్లా అలియాస్ తాజ్, మహ్మద్ ఇషాన్, అలీ బిన్ సలేం అలియాస్ అలీ బాబు ముఠాగా ఏర్పడ్డారు. మహ్మద్ ఇంతియాజ్, మహ్మద్ ఇష్తకార్ అహ్మద్‌లు ముందుగా బ్యాచిలర్